# 3.01 డాక్టర్ లూకా, కుటుంబం మరియు ఆరోగ్య జీవనం

కుటుంబం ఆరోగ్య జీవనానికి చాలా ముఖ్యం. ఒక క్షణం దీని గురించి ఆలోచించండి. ఎందుకిలా? మొదటిగా, పిల్లలు కుటుంబాలుగా జన్మించారు. నిస్సహాయమైన శిశువులుగా వారికి జీవించడానికి ప్రాథమిక ఆహారం, బట్టలు ఇవ్వబడతాయి. అప్పుడు మనందరము మనకు అందించబడిన గుర్తింపు, కారణం, జీవించడానికి స్థలం ఇవ్వబడినవి, మన కోసం భద్రత కలిగిన ప్రేమ, జీవించడానికి ప్రాథమిక నైపుణ్యాలు కలిగిన కుటుంబాలలో పెంచబడ్డాము. మనం మొదట రాయడం, చదవడం నేర్చుకున్నది కుటుంబములోనే. మనం సమాజంలోని విలువల ప్రాముఖ్యతను నేర్చుకున్నది కుటుంబాల్లోనే.

కుటుంబాలలోను, ఇళ్ళలోను ఉండని వాళ్ళకు ఏమి జరుగును? ఇళ్ళలో ఉండాలని ఆశించే చాలా మంది పిల్లలు అనాథ ఆశ్రయాలలో ఉన్నారు. కొంతమంది పిల్లలు ఇళ్ళలో అసహ్యించబడి, అలా అసహ్యించడం నేర్చుకుంటారు. కొంతమంది ఇళ్లలోని పిల్లలు విడువబడి అడుక్కోవడానికి రోడ్ల మీదికి వెళ్ళవలసి వస్తుంది. ఇది ప్రపంచంలోని అన్ని దేశాలలో కొంతవరకు ఉంటుంది. అధికారుల గణనల ప్రకారం ఇప్పుడు చైనాలో 1,50,000 మంది వీధి పిల్లలు 70% బాలురై ఉన్నారు. మరియు ప్రధానంగా 10-14 వయస్సు గలవారు ఉన్నారు. వీరిలో చాలా మందికి చెడు ఇళ్లు ఉన్నాయి. అలాంటి జీవితం జీవించాలని ఎవరు అనుకుంటారు?

ఇళ్లు, కుటుంబం మరియు వాటి ప్రాముఖ్యత గురించి డాక్టర్ లూకా ఏమి చెప్పాలి? డాక్టర్ లూకా గారి మొదటి పురాతన రచనలు యేసు అనే ఒక మనుష్యుని యొక్క జననం గురించి మాట్లాడుతున్నాయి. అది ఆయన తల్లి గురించి, తండ్రి గురించి మరియు ఆయన కుటుంబ తరాల గురించి మాట్లాడుతుంది. ఒకవేళ డాక్టర్ లూకా గారు కుటుంబం గురించి మాట్లాడటానికి ప్రారంభించారు అంటే కుటుంబాలు, ఇళ్లు అనేవి చాలా ప్రాముఖ్యమైనవని ఆయన ఆలోచించాలి. వైద్యుడిగా కుటుంబాలు ఆరోగ్యంగా జీవించడం చాలా ముఖ్యం అనే ఆలోచన. యువ బాలుడైన యేసు వేరే చోట ఉన్నాడు, తరువాత అతని సొంత ఊరు నజరేతుకు వెళ్ళి, అయన తల్లి తండ్రులకు విధేయుడిగా ఉన్నాడని ఇది చెప్తుంది. కాని ఆయన తల్లి ఆ విషయాలన్నిటినీ ఆమె హృదయంలో (ప్రతిష్ఠాత్మకంగా) బద్రపరచుకున్నది. మరియు యేసు జ్ఞానములో, దేవుని దయలో, మనుష్యుని దయలో ఎదిగెను. (లూకా 2:51,52).'

డాక్టర్ లూకా గారి రచనలైన ఈ బాగము యేసు మరియు ఆయన కుటుంబం గురించి మనకు చెప్తుంది. మొదటిది, ఆయన తన తల్లి తండ్రులకు విధేయతగా ఉన్నాడు. రెండోది, జ్ఞానమందును, (ఎత్తుగా) (స్వభావముగా), దేవునితో దయయందును (ఆత్మీయంగా) మనుష్యుల దయయందును (సామాజికంగా). యేసు జీవిస్తున్న పర్యావరణాలు మానసికంగా, భౌతికంగా, ఆత్మీయంగా మరియు సామాజికంగా ఆయన తల్లి, తండ్రి ద్వారా అందించబడి ఉంటాయి. అయితే, ఈ ప్రకటన చేయడానికి మనం ఎమైయున్నాము, 'ఆయన తల్లి ఈ విషయాలన్నిటినీ ఆమె హృదయంలో (ప్రతిష్ఠాత్మకంగా) బద్రపరచి ఉంచిందా? దీని అర్థం ఏమిటి?

ఈ యువకుడైన యేసు జీవితం గురించి అసాధారణ అవగాహన ఉన్నట్లుగా కనిపిస్తుంది. ఒక రోజు ఆయన 'బోధకుల మధ్య కూర్చొని, వాళ్ళు చెప్పేవి వింటు, వాళ్లని ప్రశ్నలు అడుగుతూ ఉండటం ఆయన తల్లి తండ్రులు కనుగొన్నారు. ఆయన అవగాహనకు, ఆయన సమాధానాలను వినిన వారందరూ ఆశ్చర్య పడ్డారు (లూకా 2:46,47).' వాళ్ళు అంతలా ఆశ్చర్యపడేలా చేసింది ఏమిటంటే, ఆ సమయానికి యేసు కేవలం 12 వయస్సు గలవాడే. అప్పటికి కూడా ఆయన పెద్దవాళ్లను, బోధకులను ఆయన యొక్క అవగాహనతో, తెలివితో ఆశ్చర్యపర్చగలిగాడు. ఎందుకిలా? యేసు సామాన్య యువ బాలుడు కాదు. ఆయన మనుష్య కుమారుడు. దేవుడు స్వయంగా భూమికి వచ్చి మనిషికి దేవుని తెలియజేసుకోడానికి మనిషి మన మధ్య నివసించడానికి వచ్చాడు. ఆయన దేవుడు అయినప్పటికి మనిషిగా భూమి మీదికి వచ్చిన యేసు ఆయన తల్లి తండ్రులకు విధేయుడుగా ఉంటూ, భౌతికంగా, మానసికంగా మరియు ఆత్మీయంగా ఎదుగుతూ ఉండెను. ఒకవేళ ఇది దేవునికి ప్రాముఖ్యమైనదైతే, అప్పుడు మనకు ప్రాముఖ్యమైనది. మరియు భూమి మీద ఒక కుటుంబంగా జీవించడానికి దేవుడైన యేసుకు ప్రాముఖ్యమైనదైతే, అది మనకు కూడా అలా చేయడం ప్రాముఖ్యమే. ఒక కుటుంబంలో జీవించడం వ్యక్తిగతంగా అన్నింట్లో పరిపక్వం చెందడానికి అవకాశముంటుంది.

డాక్టర్ లూకా గారి రచన క్రమములో ముందుగా మనం చూసిన విధంగా ఒక పెద్ద సేకరణ కలిగి ఉన్న పురాతన బైబిల్ అని పిలువబడింది. బైబిలు లోని మొదటి పుస్తకము ఆదికాండము, అంటే 'ప్రారంభములు' అని అర్థం, కుటుంబం యొక్క మూలం గురించి మాట్లాడుతుంది. "అప్పుడు దేవుడు మన పోలిక చొప్పున, మన లాగే మనిషిని చేద్దాం, వాళ్ళు చేపలను, సముద్రమును, గాలిలోని పక్షులను, జీవించే

ప్రతి దానిమీద భూమి అంతట, భూమి మీద ప్రాకు ప్రతి జీవిని దానిని ఏలుదురు అనుకొనెను. కాబట్టి దేవుడు మానవుడిని తన సొంత పోలిక చొప్పున నిర్మించెను, దేవుని స్వరూపమునా సృజించి, పురుషుని గాను, స్త్రీని గాను సృజించెను."'

ఈ బాగమునకు అర్ధం ఏమిటి? ఈ భాగము మానవ జాతి యొక్క దేవుని సృష్టి గురించి మాట్లాడుతుంది కాబట్టి ఇది ఖచ్చితంగా ఒక ఆశ్చర్యమైనది. మొదటిగా, పురుషుడు స్త్రీలను దేవుడు సృజించెనని చెప్తుంది. మొదటి కుటుంబం భార్య, భర్తలను కలిగి ఉంది, ఇద్దరు భార్యలు, ఇద్దరు భర్తలు కాదు. రెండోది, పురుషుడు, స్త్రీ 'దేవుని పోలిక' చొప్పున సృజింపడ్డారు, 'దేవుని పోలిక' చొప్పున అంటే అర్ధం ఏమిటి?' దేవునిలా ఆలోచిస్తూ, దేవునిలా ఊహించడమే దాని అర్ధం. మిగతా అన్ని జంతువుల నుండి ఇదే మానవులను వేరు పరిచేది. మనము జంతువుల నుండి విడదీయబడలేదు, దేవుడు పురుషుని, స్త్రీని దేవునితో ప్రత్యేకమైన సంబంధం కలిగి ఉండటానికి ప్రత్యేకమైన జీవిగా సృజించాడు.

కుటుంబం యొక్క సృష్టి చాలా సంపూర్ణమైన పరిధిలో ఉంది, ఒకవేళ అదే సందర్భం అయితే, మరి ఏమి జరిగింది? విడాకులు ఎలా ఉంటాయి, కోపం కలిగిన తల్లి తండ్రులు, దంపతులు ఒకరినొకరు కొట్టుకోవడం, తల్లి తండ్రులు లేని పిల్లలు లేక వీధులలో ఉండే పిల్లలు లాంటి వాళ్ళ సంగతి ఏమిటి? ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఈ రోజుల్లో ప్రతి సమాజంలోని కుటుంబాలలో సవాళ్లు, సమస్యలు ఉన్నాయి. సరిపడినంత డబ్బు, కళాశాల ఖర్చులు, బట్టలు, పిల్లలతో సహన లేకపోవడం లాంటివి, ఇంకా ఎన్నో.

బైబిల్ లో, ఆదికాండంలో కూడా, పురుషుడు, స్త్రీ పాపము చేశారని చెప్తుంది. పాపం అంటే ఏమిటి? పాపం అంటే, దేవునికి వ్యతిరేకంగా వెళ్లడమే. దేవుడు మనం పాపం చేయాలని కోరుకోవడం లేదు. దేవుడు వారిని సృజించిన ఏదేను వనంలో నాటిన చెట్ల నుండి మొట్ట మొదటి పురుషుడు, స్త్రీ లు అవి తినకుండా ఉండవలసి ఉంది, కాని వాళ్ళు తిన్నారు. ఇది మానవుడు దేవునికి, దేవుని ప్రణాళికలకు, ఆయన యొక్క ఉద్దేశాలకు వ్యతిరేకత చూపించి, మొదటి పురుషుడు, స్త్రీ ఆయనకు అవిధేయులై ఉన్నారు. అయితే, వ్యతిరేకత అక్కడితో ఆగిపోలేదు. దేవుడు పాపాన్ని తట్టుకోలేని దేవుడు, అలా ఆ పాపాన్ని వేరుపర్చి శిక్షించాలి. అది ఒక దొంగ ఒక బ్యాంక్ లో డబ్బులు దొంగతనం చేసినట్లు ఉంటుంది. ఒకవేళ అతడు పట్టుబడితే అతడు శిక్షింపబడాలి, లేదంటే మరలా చేస్తాడు. దేవుడు కూడా అదే పని చేయాలి.

అయితే, ఆదాము, అవ్వ అని పిలువబడే మొదటి పురుషుడికి, స్త్రీ కి ఏమైంది? దేవుడు వాళ్లను ఈ పరిధి నుండి తీసివేయాలి. కాని ఆయన వాళ్లను కొంత శిక్షతో వదిలివేశాడు. ఆయన ఇలా చెప్పాడు, "నేను నీ ప్రసవములో గొప్ప నొప్పిని హెచ్చిస్తాను; నీవు నొప్పితో పిల్లలకు జన్మని ఇస్తావు. నీ భర్త పట్ల నీకు వాంఛ కలుగుతుంది; అతడు నిన్ను ఏలును (ఆదికాండము 3:16). అహా ఏమి శిక్ష! స్త్రీ ప్రసవములో ఎక్కువ నొప్పిని కలిగి ఉంటుంది. ఇది కేవలం పుట్టే సమయంలోనే కాదు, కాని గర్భం సమయంలో కూడా. ఒకవేళ ఆ శిశువు చనిపోతే ఆ బాద ఇంకా ఆ స్త్రీకి ఎక్కువ అవుతుంది. పిల్లలు కలిగి ఉండటం చాలా సంతోషకరమైనది అయినప్పటికి, ఆదాము అవ్వలు చేసిన పాపపు ఫలితంగా ఆ బాద ఇంకా ఎక్కువ అవుతుంది. మరియు భార్య భర్తలు సమానంగా ఉండటానికి బదులుగా, భార్యకి భర్త మీద వాంఛ కలుగుతుంది, భర్త భార్యని ఏలతాడు. మనం తరచూ దుర్వినియోగంగా భర్త తన భార్యను మానసికంగా, భౌతికంగా వేధిస్తూ ఉండటం చూస్తూ ఉంటాం కదా. ఇది ఆదాము, అవ్వలు చేసిన పాపానికి రెండవ ఫలితం.

ఇది ఎప్పుడు ఇలానే చెడు జరుగుతూ, దీనిని ఏది కూడా మార్చలేదు అని దేవుడు చెప్పాడా? అవును కాదు అని సమాధానం చెప్పొచ్చు. అవును కనీసం సమయం కోసం, ప్రసవములో నొప్పి కొనసాగుతూనే ఉంటుంది, భర్త భార్యను ఏలుతూనే ఉంటాడు, ఎదేమైనప్పటికి, భవిష్యత్ లో ఒకరోజు ఇది మారుతుంది. భవిష్యత్ లో ఒక రోజు దేవుడు అన్ని విషయాలు ఎలా ఉండాలని ఉద్దేశించాడో అలా ఉండటం కోసం మరల భూమికి మార్చడానికి తిరిగి వస్తాడు. అప్పటి వరకు కొన్ని విషయాలు అలానే ఉంటాయి.

ఎదేమైనప్పటికి, దేవుడు వచ్చి మరల అన్ని విషయాలను క్రమంగా చేసే వరకు మనం పాపాల మధ్య, చెడు మధ్య ఉన్న, మంచి కుటుంబం కలిగి ఉండటానికి మరల దేవుడు యేసు క్రీస్తు ద్వారా కొన్ని విషయాలను ఇచ్చాడు. దేవుడు మనకు అందించిన కొన్ని విషయాలు ఏమిటి? మొదటిగా, భార్య భర్త ఒక ప్రాధమిక కలిగిన కుటుంబంగా పిల్లలను పెంచడం అందించాడు. అది మారలేదు. రెండోది, కుటుంబాలలో ప్రేమ కలిగి జీవించడం, ఒకరి పట్ల ఒకరు ప్రేమ కలిగి జీవించడం కోసం కొన్ని సూచనలు దేవుడు అందించాడు. ఉదాహరణకు ఆయన వారి భర్తలను గౌరవించమని భార్యలకు చెప్పాడు, వారి

భార్యలను గౌరవించమని భర్తలకు చెప్పాడు. అదేవిధంగా, ఆయన పిల్లలు కూడా వాళ్ల తల్లి తండ్రులకు గౌరవించి, లోబడమని చెప్పాడు.

ఈ నియమాలు ఖచ్చితంగా ఉపయోగకరము. ఏదేమైనప్పటికి, అన్ని నాగరికతలు ఈ నియమాలు ఉన్నాయని ఎవరైనా చెప్పొచ్చు. అది నిజమే, కాని అన్నీ దేవుని నుండి వచ్చాయని బైబిల్ చెప్తుంది. అది గాక మనం అందరం ఈ నియమాలకు అనుగుణంగా జీవించడంలో విఫలం అవుతూ ఉంటాం కదా? భర్తలు భార్యలను ప్రేమించడంలో విఫలం అవ్వడం లేదా, భార్యలు భర్తలను గౌరవించడంలో విఫలం అవ్వడం లేదా, పిల్లలు వాళ్ల భార్యలను గౌరవించి, విధేయతగా ఉండటంలో విఫలమం అవ్వడం లేదా? ఒకవేళ ఏ దేశంలోనైనా భార్య భర్తలను అడిగినట్లయితే, అందరూ మంచి వివాహము కావాలంటారు, కాని అందరూ మంచి వివాహాలు కలిగి ఉండటం లేదు. ఎందుకు? చాలా కారణాలు ఉన్నాయి, కాని ముఖ్యమైనది ఏమిటంటే, అనేక కోరికలు ఉన్నప్పటికి, అనేక మంది వారికి కావల్సినంత ప్రేమగా, గౌరవంగా ఉండలేరు. మరల, ఎందుకిలా? ప్రజలు వాళ్లకి ఇష్టం వచ్చినట్లు ఎందుకు చేయలేరు? బైబిల్ ఇది పాపమని చెప్తుంది లేదా దేవుడు మనలను చేయమన్న దానికి వ్యతిరేకంగా వెళ్లడం. మనము మన జీవితాలలో పాపానికి దాసులమని, తప్పులు చేసెవాళ్లమని చెప్తుంది.

మనం దీని నుండి వేరుగా ఎలా ఉండగలం? ఈరోజు మనిషిగా ఎదిగి నీకోసం, నాకోసం చనిపోయిన యేసు అనే యౌవనస్తుడి గురించి మనం ప్రారంభంలో మాట్లాడుకున్నాం. మనము మన పాపముల నుండి విముక్తి పొందడానికి, ఆయన మన పాపములను ఆయన మీద వేసుకున్నాడు. మనకు నూతన జీవితాన్ని ఇవ్వడానికి దేవుడు ఇచ్చిన శిక్షను ఆయన మీద వేసుకున్నాడు. ఆయన జీవితము విడుదల కలిగి ఉంది కాబట్టి ఇప్పుడు పాపం మీద మనకు శక్తి ఉంది. యేసు మన పాపములకోసం చనిపోయి మూడవ రోజు సమాధిలో నుండి లేచిన తరువాత పాపం మీద విజయం, పాపం ద్వారా మనకు కలిగిన మరణము నుండి విజయము ఉందని చూపించాడు. ఎంత గొప్ప కథ. అటువంటి పాపం నుండి స్వేచ్ఛ కలిగిన జీవితం నాకేలా ఉంటుంది, దాని ద్వారా విలువనిచ్చే భార్య, ప్రేమించే భర్త, విధేయత కలిగిన పిల్లలు ఎలా ఉంటారని నువ్వు అడుగవచ్చు.

కేవలం ఈ ప్రార్ధన ఉన్నట్లుగా చేయండి: ప్రియమైన యేసు నేను చేసేది నియంత్రించుకొలేక తప్పు చేశానని నాకు తెలుసు. నీవు నా కోసం శిలువలో చనిపోయి నా పాపములను నీ మీద వేసుకున్నావని నాకు తెలుసు. నీవు నా కోసం మరణించిన తరువాత సమాధి చేయబడి తిరిగి మూడవ రోజున లేచి మరణమును జయించావని నాకు తెలుసు. నీవు ఈ ప్రార్ధన చేసినట్లయితే నీవు ఇప్పుడు దేవుని బిడ్డ అవుతావు, మరియు నిత్య జీవం కలిగిన దేవుని కుటుంబంలో నిత్యము జీవిస్తావు, నీవు ఇంకా మంచి కుటుంబం కలిగిన జీవితం జీవిస్తావు.

బైబిల్ లోని వేరే పురాతన పుస్తకమైన కొరింథియులకులో ప్రేమ ఎలా వివరించబడింది అనే దాని గురించి చెప్పబడింది, ప్రేమ దయగలది, అది అసూయ పడదు, అది డంబములాడదు, అది గర్వపడదు, అది అమర్యాదగా ప్రవర్తించదు, అది స్వప్రయోజనమునకు ఉపయోగించుకొనదు, అది కోపపడదు, అపరాధమును మనస్సులో ఉంచుకొనదు. ప్రేమ దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమందు సంతోషించును, ప్రేమ అన్నిటిని తాళు కొనును, ప్రేమ అన్నిటినీ నమ్మును, ప్రేమ అన్నిటినీ నిరీక్షించును, ప్రేమ అన్నిటినీ ఓర్చుకొనును, ప్రేమ శాశ్వతకాలముండును (1 కొరింథియులకు4:1-8). ఈ రోజు కాపాడేటువంటి ప్రేమ కలిగిన యేసు క్రీస్తు ద్వారా దేవుడు నీ కోసం ఇటువంటి ప్రేమ కలిగి ఉన్నాడు. నీవు నీ కుటుంబం కోసం ఇటువంటి ప్రేమ కలిగి ఉంటావా?

ఇటువంటి ప్రేమ కలిగి ఉండటం సులభం కాదు. ఇది చాలా ఖర్చుతో, కష్టంతో కూడుకున్నది. దీనికి చాలా త్యాగం, పని అవసరం. సుమారు 3200 సంవత్సరముల క్రితం రూతు అనబడే ఒక స్త్రీ ఒక పరదేశపు పురుషుని వివాహం చేసుకుంది. అ మనుష్యుడు అతని కుటుంబం ఈ రోజు ఇశ్రాయేలు, సిరియా అని పిలువబడుతున్న వాటికి దగ్గరగా ఉన్న రూతు యొక్క దేశానికి తరలిపోయారు. అతడు, అతని తండ్రి, అతని సహోదరులు, అందరూ పరదేశంలో చనిపోయారు. రూతు అత్త, అయిన నయోమి, మరల తన సొంత దేశానికి వెళ్లాలని నిర్ణయించుకుంది. రూతు నయోమితో కలిసి వెళ్లాలనుకుంది కాని నయోమి, రూతు అక్కడే వాళ్ల సొంత దేశంలో తన సొంత ప్రజల దగ్గర ఉండాలని అనుకుంది. ఈ కథ బైబిల్ లోని రూతు గ్రంధంలో లిఖించబడి/నమోదు చేయబడి ఉంది.

రూతు నయోమితో ఇలా చెప్పినది, నన్ను నీ యుద్ధ నుండి వెళ్ళమని కాని, నిన్ను వదలమని కాని వేడుకొన వద్దు. నీవు ఎక్కడికి వెల్తే నేను అక్కడికి, నీవు ఎక్కడ ఉంటే అక్కడ ఉంటా అని చెప్పింది. నీ ప్రజలే నా ప్రజలు, నీ దేవుడే నా దేవుడు. నీవు చనిపోయిన చోటే నేను చనిపోతాను. మరియు అక్కడనే సమాధి చేయబడతా. దేవుడు నాకు పరిష్కారం ఇచ్చును గాక, మరణము తప్ప మనలను ఏదైనను నిన్ను నన్ను వేరుచేసిన యెడల దేవుడు నాకు ఎంతటి కీడైనను చేయును గాక (రూతు 1:16,17). త్యాగపూరితమైన ప్రేమ అంటే ఏమిటో రూతు నయోమి నేర్చుకున్నది, అది ఇప్పుడు నయోమికి తిరిగి చూయిస్తుంది. యేసు క్రీస్తు ప్రేమద్వారా ఇటువంటి ప్రేమనే దేవుడు నీ జీవితంలో, నీ కుటుంబానికి చూపించగలడు. ఇటువంటి ఆరోగ్యకరమైన ప్రేమయే మన జీవితాలలో మానసికంగా, భౌతికంగా, ఆత్మీయంగా, సామాజికంగా పరిణితి చెందే ప్రజలుగా, ఎదగడానికి మనలను అనుమతిస్తుంది. ఇది ఖచ్చితంగా ఆరోగ్యకరమైన కుటుంబాలు ఆరోగ్యకరమైన ప్రజలుగా చేస్తుందని చూయిస్తుంది.